సంబురంగా హరితోత్సవం


మాక్లూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న నార్త్ జోన్ సీఐ సతీష్


అలీసాగర్ వద్ద మొక్క నాటుతున్న ఎమ్మెల్యే షకీల్, పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితయాదవ్


ఆర్మూర్‌లో ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో..

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నియోజకవర్గాల్లో హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. – సాక్షి నెట్‌వర్క్


బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో..


ముప్కాల్‌లో..


బాల్కొండ పోలీస్‌స్టేషన్‌లో..


ఆలూర్ మండల కేంద్రంలో..


బోధన్ రూరల్‌లో..


రుద్రూర్‌లో..


వేల్పూర్ మండలం జాన్కంపేట్‌లో..


రెంజల్ హైస్కూల్‌లో..

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆర్మూర్ టౌన్ : వర్షాకాలం ప్రారంభమవ్వడంతో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ అన్నారు. ఆర్మూర్‌లోని రాంనగర్‌లో సోమవారం డెంగీ, మలేరియా నివారణ మాస ఉత్సవాల్లో భాగంగా ఇంటింటికీ తిరిగి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి సాయి, పట్టణ పర్యవేక్షకుడు చంద్రశేఖర్, ఆరోగ్య కార్యకర్త ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలి



నవీపేట : మండలంలోని అభంగపట్నంలో అంబేడ్కర్ భవనం ఎదుట జీపీ పాలకవర్గం తీర్మానించినట్లుగా పల్లె దవాఖాన భవన నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు సోమవారం సర్పంచ్, కార్యదర్శులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాము, అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు సుభాష్ తదితరులున్నారు.

చెన్న నిత్యశ్రీకి సన్మానం



ఆర్మూర్‌టౌన్ : ఇటీవల విడుదలైన నీట్ మెడిసిన్ విభాగంలో 2,969 ర్యాంక్‌ని సాధించి ఎంబీబీస్ కోర్సులో చేరుతున్న చెన్న నిత్యశ్రీకి ఆర్మూర్ సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్ పూలమాల శాలువాతో సత్కరించి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా నిత్యశ్రీ మాట్లాడుతూ డాక్టర్ కోర్సు పట్టుదలతో చదివి కార్డియాలాజిస్ట్ అవుతానన్నారు. ఈ కార్యక్రమంలో నిత్యశ్రీ తల్లిదండ్రులు శ్రీమాన్ ,రూప, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బర్త్‌డే

బాల్కొండ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బర్త్‌డే సందర్భంగా సోమవారం ముప్కాల్ శివారులోని ఇటుక బట్టీల వద్ద పేదలకు ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బియ్యం, పండ్లు పంపిణీ చేశారు.

వర్ని : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోగులకు సోమవారం పండ్లు పంపిణీ చేశారు.

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు.

బోధన్ రూరల్(బోధన్) : బోధన్ మండలంలోని పెంటాఖుర్దు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిపేట్(ఆర్మూర్): నందిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

రెంజల్(బోధన్): కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండలంలోని సాటాపూర్ గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు ఎంఎల్ రాజు, నితిన్, కృష్ణ, సాయిలు తదితరులున్నారు.

రుద్రూర్ : చందూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక చందూరు జడ్పీటీసీ, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ అంబర్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు కమిటీ

బోధన్ రూరల్(బోధన్): మండలం ఊటపల్లిలో అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టప్పా సాయిలు, ఉపాధ్యక్షులు గైని సాయిలు, బేగరి అశోక్, దండు సాయిలు, ప్రధాన కార్యదర్శి కామారెడ్డి గంగాధర్, కోశాధికారి తడపు అబ్బయ్య, సంయుక్త కార్యదర్శులు మెదక్ చంద్రయ్య, బేగరి రవి, కదం శ్యాం, సలహా దారులు పోశెట్టి, బొజ్జ వెంకటస్వామి, బేగరి సాయిలు, బొంది రాములు, మాతంగి రాములు, సందెల గాలయ్య, దండు సాయిలు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పోలీస్ అధికారులకు సన్మానం



నవీపేట : నవీపేట ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి సీఐగా పదోన్నతి పొందిన రాజారెడ్డితో పాటు నవీపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సతీష్‌లను బీఆర్ఎస్ నాయకులు సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నర్సింగ్‌రావ్, నవీపేట, బినోల సొసైటీల చైర్మన్‌లు న్యాలకంటి అబ్బన్న, మగ్గారి హన్మాండ్లు తదితరులున్నారు.

తట్టికోటలో అక్షరాభ్యాసం



బోధన్ : బడిబాట కార్యక్రమంలో బాగంగా సోమవారం పట్టణ కేంద్రంలోని తట్టికోట కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. మారుతి మందిరం ప్రధానార్చకులు ప్రవీణ్ మహారాజ్ అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల హెచ్‌ఎం లలిత, టీచర్లు రాధిక, గోదావరి ఉన్నారు.

ఎన్నిక..

వీడీసీ అధ్యక్షుడిగా జవాన్ రాజు



మాక్లూర్ : మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామాభివృద్ధి అధ్యక్షుడిగా పదవీ విరమణ పొందిన సైనికుడు కాలెవార్ రాజును గ్రామస్తులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేశ సేవలో 17ఏళ్లు పూర్తి చేసుకొని ఇటీవలే గ్రామానికి వచ్చిన కాలెవార్ రాజును ఎన్నుకుని ఇక నుంచి గ్రామాభివృద్ధికి తోడ్పాడాలని బాధ్యతలు అప్పగించారు. అలాగే క్యాషియర్‌గా అవుసలి శ్రీకాంత్‌ను నియమించారు. సత్యనారాయణ, లడ్డు, గంగాధర్, పి పెద్దులు, కాలగడ్డ శ్రీనివాస్, తలారి పెద్దులు, ప్రకాష్, భూషన్, నవీన్‌గౌడ్, మెడికల్ శ్రీనివాస్, మోహన్, రాజేశ్వర్, హన్మాండ్లు, రాము, పెంట బాబు, చిన్నారెడ్డి, కె మోహన్, మల్లయ్య, పాండవుల శ్రీనులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

క్లుప్తంగా

సీఎం సహాయనిధికి విరాళం



బాల్కొండ : ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ అంజయ్య సీఎం రిలీఫ్ ఫండ్‌కు సోమవారం తన బర్త్‌డే సందర్భంగా రూ. 25 వేలు విరాళంగా అందజేశారు. అందుకు సంబంధించిన చెక్కును తహసీల్దార్ శ్రీకాంత్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, కోఆప్షన్ సభ్యుడు మునీరొద్దీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సామవెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమిటీతో విచారణ చేపట్టాలి

బాల్కొండ : మండల కేంద్రంలోని ఎంజేపీటీ బాలికల పాఠశాలలో శనివారం విద్యార్థిని భవనంపై దూకిన ఘటనపై కమిటీని నియమించి విచారణ చేపట్టాలని బీసీ విద్యార్థిసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యాగ శేఖర్ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కమిటీని నియమించి పూర్తిస్థాయి లో విచారణ చేపట్టాలన్నారు.

ఎరువులు, విత్తనాలు ఇవ్వాలి

బోధన్ రూరల్(బోధన్)/ఎడపల్లి : రైతాంగానికి ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు పడాల శంకర్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో, ఎడపల్లి తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నాలు చేసి రైతాంగ సమస్యల పరిష్కా రం గురించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు.

హాల్ నిర్మాణానికి భూమిపూజ



వేల్పూర్ : వేల్పూర్ మండలం పడగల్‌లో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు సోమవారం భూమిపూజ నిర్వహించారు. దీని నిర్మాణానికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి రూ. 10 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు ద్యా వతి రాజ్‌కుమార్, యాల్ల హన్మంత్‌రెడ్డి, మీసాల శ్యాంరావు, ఆమోస్,యాల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్ మాట్లాడుతూ వానాకాలంలో ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్త శ్యామల, స్టాఫ్ నర్స్ ప్రవంతి, ఆశా కార్యకర్తలు మమత, శిరీష, రమ, నవ్య, సుభద్ర, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు పని చేయాలి



రుద్రూర్ : కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అంబర్ సింగ్ పిలుపునిచ్చారు. చందూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించిన ఎన్రోలర్స్‌కు సోమవారం ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దశా గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ దేశ ప్రధాని కావాలి



ఆర్మూర్ : తెలంగాణ మోడల్ దేశమంతా అమలు కావాలని కోరుకుంటూ సీఎం కేసీఆర్ రానున్న రోజుల్లో దేశ ప్రధాని కావాలని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూర్, రాంచంద్రపల్లి, చిన్నాపూర్, అయిలాపూర్‌కు చెందిన రైతులు, యువకులు, మహిళలకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారినుద్దేశించి మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలో 20 రోజులుగా సుమారు పది వేల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్, మాక్లూర్, ఆలూర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నివేదికలు సమర్పించడం లేదు


నివేదికను చదివి వినిపిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

కమ్మర్‌పల్లి : మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ అభివృద్ధి పురోగతి నివేదికలను ఎందుకు సమర్పించడం లేదని మండల కోఆప్షన్ మెంబర్ అజ్మత్ హుస్సేన్ అధికారులను నిలదీశారు. సోమవారం ఎంపీపీ గౌతమి అధ్యక్షతన మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో కోఆప్షన్ మెంబర్ పలు సమస్యలను ప్రస్తావిస్తూ అధికారులను నిలదీశారు. హరితహారం కార్యక్రమంలో నాటుతున్న మొక్కలను ట్రాన్స్‌కో అధికారులు నరికేస్తున్నారన్నారు. సమన్వయంతో మొక్కలు నాటాలన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారంపై ప్రశ్నించగా ఏఓ లావణ్యను అడుగగా రాలేదని సమాధానమిచ్చారు. తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ, సర్వర్ నెమ్మదించడం కారణంగా ధ్రువపత్రాల జారీలో ఆలస్యమవుతోందన్నారు. ఐదేళ్లు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈవో ఆంధ్రయ్య కోరారు. ఎంపీడీఓ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం సాధిస్తా : జీవన్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

ఆర్మూర్ : ఆర్మూర్ నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు, ఆశీర్వాదంతో మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తానని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ మండలం అమ్దాపూర్ గ్రామంలో నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా సోమవారం పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని డప్పు వాయిద్యాలు, బోనాలతో ఘన స్వాగతం పలికి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంట రాగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గ్రామంలో పర్యటిస్తూ ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు అక్కడిక్కడే ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామస్తులనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ఇప్పుడు అధికారం కోసం నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇక పసుపు బోర్డు సాధిస్తానంటూ బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేశారన్నారు. అమ్దాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఆఫీసర్స్ క్లబ్‌లో క్రీడా భవనం ప్రారంభం


బోధన్‌లో బిలియడ్స్ ఆడుతున్న ఎమ్మెల్యే షకీల్

బోధన్ టౌన్ : పట్టణంలోని రాకాసీపేట్‌లో ఉన్న ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో క్రీడా భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫీసర్స్ క్లబ్‌లో క్రీడా భవనం నిర్మాణం చేపట్టడం శుభపరిణామమన్నారు. స్విమ్మింగ్‌పూల్ మరమ్మతు ఇతర కార్యక్రమాల కోసం రూ. 20 లక్షల నిధులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మెన్ సోహైల్ ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, కౌన్సిలర్లు దూప్‌సింగ్, పొల్, నాయకులు గిర్ధారవ్ గంగారెడ్డి, బుద్దె రాజేశ్వర్, ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

ఆర్మూర్ టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి డిమాండ్ చేశారు. అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జీపుజాత ఆదిలాబాద్‌లో ప్రారంభమై సోమవారం ఆర్మూర్‌కు చేరుకుంది. వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం ర్యాలీగా బాలాజీ ఫంక్షన్‌హాల్‌కు చేరుకున్నారు. అక్కడ ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలకు రూ. 26వేల జీతం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పద్మ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు చంద్రకళ, నూర్జహాన్, దేవగంగు, గోదావరి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

సుభాష్‌నగర్ : దేశంలో తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని , బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని వినాయక్‌నగర్‌లోని వినాయక ఫంక్షన్‌హాల్‌లో అర్బన్ నియోజక వర్గ వివిధ మోర్చాల సమావేశం ఏర్పాటు చేశారు.

అవార్డులు రావడం సంతోషకరం



ఆర్మూర్‌టౌన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురానికి అవార్డులు రావడం సంతోషంగా ఉందని లయన్స్ అధ్యక్షుడు చెన్నరవి అన్నారు. ఇటీవలే నిర్వహించిన కనెక్ట్ అవార్డులో వేడుక 320 డీ కేటగిరిలో 2022 –2023కు గాను డిస్ట్రిక్ట్ గవర్నర్ చేతుల మీదుగా ఆర్మూర్ నవనాథపురం క్లబ్‌కు 6 అవార్డులు అందుకున్నామన్నారు. బెస్ట్ హంగెర్ రిలీఫ్, బెస్ట్ పెర్మినెంట్ ప్రాజెక్ట్, బెస్ట్ స్కిల్ డెవలప్మెంట్, ఐ స్క్రీనింగ్‌తో పాటు ఔట్ స్టాండింగ్ ప్రెసిడెంట్ చెన్న రవికుమార్, బెస్ట్ డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లయన్ సు . దీర్ బాబుకు అవార్డులు వచ్చాయన్నారు.

ఆధ్యాత్మికం..

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యాలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం ఆరిద్ర నక్షత్రం సందర్భంగా స్వామిని పంచామృతాలతో అభిషేకం చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, పీసీ గంగారెడ్డి, బోబిడే కిషన్, మీనాచందు, లక్ష్మన్, బొండ్ల ఆనంద్, అయ్యప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	ఆదిపురుష్ (3డీ–తెలుగు) - 3.10 ది ఫ్లాష్ - 12.00, 6.55, 10.05
స్క్రీన్-2 -	ఆదిపురుష్ (3డీ–తెలుగు) - 8.00, 11.45, 3.30, 7.15, 11.00
స్క్రీన్-3 -	ఆదిపురుష్ (2డీ–తెలుగు) - 10.30, 2.15, 6.00, 9.45
స్క్రీన్-4 -	ఆదిపురుష్ (2డీ–తెలుగు) - 11.00, 2.45, 6.30, 10.15

సంక్షిప్తం

శివసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



బోధన్ : శివసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం పట్టణ కేంద్రంలోని హెడ్ పోస్టాఫీసు వద్ద ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బాలసాహెబ్ఠాక్రే చిత్ర పటానికి పూల మాలలు వేశారు. పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు ఎనుగంటి గౌతం గౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రీతం, మధుబాబు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

రెంజల్(బోధన్) : ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను అమలు చేస్తేనే నూతన విద్యా సంవత్సరంలో కొత్త మెనూను అమలు చేస్తామని మధ్యాహ్న భోజన ఏజన్సీ జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం రెంజల్ ఎంఈవో కార్యాలయం సిబ్బందికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. లక్ష్మీ మాట్లాడుతూ ఏడాది రావాల్సిన రూ. 8 కోట్ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. మండలంలోని మధ్యాహ్న భోజన ఏజన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



ఆర్మూర్ : ఆర్మూర్ మండలం చేపూర్, పెర్కిట్‌కు చెందిన పలువురు ముస్లిం మైనారిటీ యువకులు పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నివాసంలో సోమవారం ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నాయకులు అమీన్ ఖాన్, సద్దాం, ముజాహిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు పంపిణీ చేయాలి



రెంజల్(బోధన్): డబుల్ బెడ్ రూంలను అర్హులకు అందించాలని డిమాండ్ చేస్తు ఎమ్మార్పీఎస్ అద్వర్యంలో సోమవారం రెంజల్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో డబుల్ బెడ్‌రూంలను ప్రభుత్వం నిర్మించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు భూమయ్య, పోశెట్టి, మోహన్ తదితరులున్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

నందిపేట్(ఆర్మూర్) : రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నందిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కౌల్ రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణం కల్పించాలని డిమాండ్ చేశారు.

